తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
30 ఆగష్టు 2024
పేజీలు : 08



## నల్లగొండను ఎడ్యుకేషన్ హబ్‌గా
# మార్చడమే నా లక్ష్యం

- సెప్టెంబర్ 12న మెడికల్ కళాశాలను ప్రారంభిస్తాం
- బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండటౌన్, ఆగష్టు 29 (జనంసాక్షి) :** నల్లగొండను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మిగతా 2లో..





# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక మిగతా 9లో..

## మహిళలపై అగాయిత్యాలకు పాల్పడితే
# కఠినంగా శిక్షించాలి

- కోదాడలో షీ టీమ్స్ కార్యాలయం ప్రాంభించిన ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి
- ఈవ్ టీజింగ్ ను అరికట్టడానికి షీటీమ్స్ బాగా పని చేయాలి
- మహిళలకు పూర్తి రక్షణ కల్పించడం లక్ష్యం: బీఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**కోదాడ టౌన్ ఆగష్టు 29 (జనంసాక్షి) :** కోదాడ పట్టణంలో కోదాడ సన్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని కోదాడ శాసనసభ్యులు శ్రీమతి పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ పట్టణంలో మహిళల కు భద్రత కల్పించడం లో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్ ను సమర్థవంతంగా అణచివేయాలని, మహిళలు మిగతా 9లో..

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డితో త్వరలో భేటీ
- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి

హుజూర్ నగర్, ఆగష్టు 29 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మంజూరి ప్రక్రియను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించబోతున్నారని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గురువారం హుజూర్ నగర్ పట్టణం లోని రహదారి బంగ్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగతా 9లో..



# రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలి

◆ **మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్**

మునగాల, ఆగష్టు 29(జనంసాక్షి):
రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులందరికీ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ వర్తింప చేస్తానని చెప్పి నేటికీ 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ అందలేదని వారు విమర్శించారు. రేషన్ కార్డు లేదని, ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నాయనే సాకుతో మెజార్టీ రైతాంగానికి నేటికీ రుణమాఫీ అందలేదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు లందరికీ రుణమాఫీ వర్తింపజేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దారుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి చంద చంద్రయ్య,



రైతు సంఘం నాయకులు ఎస్కే సైదా, స్టాలిన్ రెడ్డి, మండల నాయకులు సోంపంగా జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, బచ్చలకూరి స్వరాజ్యం, తుమ్మ సతీష్, గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, మండవ వెంకటాద్రి, గోళ్ళ కృష్ణారెడ్డి, భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, ఆరె శేఖర్ రెడ్డి, సుంకర పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

**అశ్రార్ కబ్సా అరేబియన్ మండి రెస్టారెంట్ ప్రారంభం**



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): భోజన ప్రియులకు నోరూరించే రుచులను అందించేందుకు జిల్లా కేంద్రంలో నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలో గురువారం నూతనంగా అశ్రార్ కబ్సా అరేబియన్ మండి రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ ముఫ్తీ అశ్రార్ నోమాని మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలన్నారు. భోజన ప్రియులకు విభిన్న రుచులను అందించేందుకు అరబిక్ థీమ్ తో అశ్రార్ కబ్సా అరేబియన్ మండి రెస్టారెంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. మంచి నైపుణ్యం గల ఒరిస్సా మాస్టర్లచే అరేబియన్ కప్సా మండీ రుచులను అందించనున్నట్లు తెలిపారు. రుచికరమైన బిర్యానీలు, చైనీస్ ఫుడ్ ఐటమ్స్, జూసీ మండి, ఫ్రై మండి, అల్ పహామ్ మండి, ఫిష్ మండి, అన్ని రకాల ఫాస్ట్ ఫుడ్ లభించనున్నట్లు తెలిపారు. క్యాటరింగ్ సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ మజీదే మఫ్రీరా ముఫ్తీ ఒసామా నోమానీ, ఇమామ్ మదీనా మజీద్ మౌలానా అమ్మార్ అబిద్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడమే నా లక్ష్యం

మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ పాఠశాల పట్ల చిన్నచూపు పోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య అందుతుందని స్పష్టం చేశారు. నల్లగొండలోని బొట్టుగూడ పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని అన్నారు. 1952లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది మేధావులు, ఇంజనీర్లు, అధికారులు, డాక్టర్లు చదువుకున్నారని తెలిపారు. అలాంటి పాఠశాల అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహించడం తనను కలిచివేసిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్లతో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే ఆరు సంవత్సరాల కాలంలో తెలంగాణలోనే బొట్టుగూడ ఉన్నత పాఠశాలను చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. గతంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలకు సైతం నూతన భవనం నిర్మించిన తర్వాత కళాశాల విద్యార్థుల సంఖ్య 3000కు పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు డీఎస్సీ ద్వారా ఎంపిక అవుతారని, అన్ని విద్యార్హతలు ఉంటాయని, ఈ విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బట్టి విధానం అమలు చేస్తారని చెప్పారు .జిల్లాలో 250 ఎకరాల్లో మహాత్మ గాంధీ యూనివర్సిటీని చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 12న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చదువుకున్న విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి గాను రాష్ట్రంలో 350 కోట్ల రూపాయ లతో స్కిల్ యూనివర్సిటీని నిర్మించనున్నామని, దానికి ఇటీవలే శంకు స్థాపన చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో సైతం 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నిర్మిస్తున్నామన్నారు. బొట్టు గుడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఎ సాధించాలని, 10:10 జిపిఏ సాధించిన వారికి తన సొంత ఖర్చులతో రూ. 50 వేలను బహుమతిగా ఇస్తానని, పదికి 9.7 జిపిఎ సాధించిన వారికి రూ.30 వేలు ,9.5 జిపిఎ సాధించిన వారికి రూ.20 వేల నగదును అందిస్తానని మంత్రి ప్రకటించారు. ఫిబ్రవరి లోపు పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, రెండు రోజుల్లో పాఠశాల విద్యార్థు లకు తన సొంత నిధుల ద్వారా బూట్లు అందజేయనున్నట్లు మంత్రి తెలి పారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసు కొని పదికి పది జిపిఎ సాధించే విధంగా చూడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఈఓ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ప్రతిక్ ఫౌండేషన్ సీఈవో ఎం.వి. గోనారెడ్డి, పాఠశాలహెడ్‌మాస్టర్ శంకరయ్యకౌన్సిలర్‌తదితరులుపాల్గొనిప్రసంగించారు.

# కేటీఎస్ లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల

దేవరకొండ, ఆగష్టు 29(జనం సాక్షి):
విద్యార్థులకు విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి కూడా అవసరమని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సీమర్ల రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాఠశాల ఆవరణలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ వరుసగా మూడు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ద్యాన్‌చంద్ పుట్టినరోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆటల్లో రాణించాలని అన్నారు. ధ్యాన్‌చంద్ 117వ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోతాన్ని పురస్కరించుకొని హాకీ మాంత్రి కుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మా పాఠశాల క్రీడలకు మద్దతుగా నిలుస్తూ యువతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం

**ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు పోవాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు అత్యున్నత స్థానాల్లో ఎంతోమంది ఉన్నారు**

**రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ బ్యూరో,ఆగస్టు 29,(జనం సాక్షి)
సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు ను రూపు మాపాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బొట్టుగూడ పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని,1952లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది మేధావులు, ఇంజనీర్లు, అధికారులు, డాక్టర్లు, చదువుకున్నారని,అలాంటి పాఠశాల అద్దె భవనంలో,ఇరుకు గదుల్లో నిర్వహించడం తనను కలిచివేసిందని,దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల రూపాయలతో బొట్టుగూడ ప్రభుత్వ



పాఠశాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే ఆరు సంవత్సరాల కాలంలో తెలంగాణలోనే బొట్టు గుడ ఉన్నత పాఠశాలను చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. గతంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలకు సైతం నూతన భవనం నిర్మించిన తర్వాత కళాశాల విద్యార్థుల సంఖ్య 3000 కు పెరిగిందని,పాఠశాలలు,కళాశాలల్లో అన్ని వసతులు కల్పిస్తే సహజంగానే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు ఉందని,ఇది రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వారు,ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు డీఎస్సీ ద్వారా ఎంపిక అవుతారని,అన్ని విద్యార్హతలు ఉంటాయని,ఈ విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో బట్టి విధానం అమలు చేస్తారని చెప్పారు. జిల్లాలో 250 ఎకరాల్లో మహాత్మ గాంధీ యూనివర్సిటీని చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబర్12న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువుకున్న విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి గాను రాష్ట్రంలో 350 కోట్ల రూపాయలతో స్కిల్ యూనివర్సిటీని నిర్మించనున్నామని,దానికి ఇటీవలే శంకుస్థాపన చేయడం జరిగిందని,నల్గొండ జిల్లా కేంద్రంలో సైతం 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నిర్మిస్తున్నామన్నారు. బొట్టు గుడ ప్రభుత్వ పాఠశాల



విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఎ సాధించాలని,10:10 జిపిఏ సాధించిన వారికి తన సొంత ఖర్చులతో 50 వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని,పదికి 9.7జిపిఎ సాధించిన వారికి 30 వేల రూపాయలు,9.5 జిపిఎ సాధించిన వారికి 20 వేల రూపాయల నగదును మంత్రి ప్రకటించారు. ఫిబ్రవరి లోపు పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని,రెండు రోజుల్లో పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా బూట్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకొని పదికి పది జిపిఎ సాధించే విధంగా చూడాలని మంత్రి కోరారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,డీఈఓ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,పాఠశాల హెడ్ మాస్టర్ శంకరయ్య లు మాట్లాడారు.




## ప్రియదర్శిని మహిళ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం

ఖమ్మం రూరల్, ఆగష్టు 29:(జనం సాక్షి )
మండలంలోని స్థానిక ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థినులకు కళాశాలలోకి స్వాగతం పలుకుతూ ఓరియంటేషన్ కార్యక్రమం ను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. తల్లిదండ్రులకు,విద్యార్థులకు తమపై నమ్మకం ఉంచి తమ కళాశాలను ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రియదర్శిని సంస్థలను ప్రారంభించడం వెనుక ప్రధాన ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అత్యుత్తమ విద్యను అందించడం, మహిళా సాధికారతను పెంచడమే లక్ష్యమని తెలిపారు. ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అనేది కొత్త విద్యార్థులకు కొత్త వాతావరణంలో సర్దుబాటు చేయడమని వారిలో సంస్థ యొక్క తత్వం మరియు సంస్కృతిని పెంపొందించడమని, ఇతర విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యులతో బంధాలను ఏర్పరచుకోవడంతో పాటు,స్వీయ అన్వేషణ యొక్క భావాన్ని బహిర్గతం చేయడమే, తమ కళాశాల యొక్క ప్రధాన లక్ష్య మన్నారు.ప్రత్యేకంగా కళాశాలలో ఇప్పటిదాకా చదివినటువంటి విద్యార్థినులు వివిధ బహుళజాతి సంస్థలలో మంచి పదోన్నతిలో ఉద్యోగం చేస్తూ ఎంతో ఆనందంగా ఉన్నారని, ఉన్నత చదువులు కోసం వివిధ దేశాల్లో స్థిరపడ్డారని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఓరియంటేషన్ పోగ్రామ్ విద్యార్థులకు వృత్తి నైపుణ్యం, విలువల యొక్క ప్రాముఖ్యతను గుర్తించడంలో సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సిఎస్సి విభాగాధిపతి ఇంజమ్. నరసింహారావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి. రమేష్, సి ఎస్ ఎం %డ% ఎ ఐ డి ఎస్ విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, హ్యూమానిటీస్ మరియు సైన్స్ విభాగాధిపతి గందు కుమారస్వామి, ఎంబీఏ విభాగాధిపతి పి విజయలక్ష్మి, అధ్యాపకులు, మొదటి సంవత్సర విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ధ్యేయం..

బోనకల్, ఆగష్టు 29 (జనంసాక్షి)
: ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ధ్యేయమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. గురువారం మండలంలోని ముష్టికుంట్ల సిపిఐ గ్రామ నిర్మాణ కౌనిల్స్ సమావేశాన్ని బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి, పేదల పక్షాల నిలబడే పార్టీ సిపిఐ పార్టీనేనన్నారు. అధికారం కోసం కాకుండా పేద ప్రజల కోసం నిజాయితీగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘన చరిత్ర మరిచిపోలేనిదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కీలక భూమిక పోషిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సిపిఐ పనిచేస్తుందన్నారు. యువత కమ్యూనిస్టు పార్టీలో చేరి గౌరవప్రదమైన రాజకీయాలని చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, కొంగర భాస్కరరావు, బోయినపల్లి బసవయ్య, సైదేశ్వరావు, బొడ్డుపల్లి రామారావు, జక్కా లెనిన్, సుశీల, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ కాలువ పరిధిలో గుడిసెలు తొలగించాలి..

### ం ఆక్రమణదారులకు అధికారుల హెచ్చరిక..



బూర్గంపహాడ్ ఆగష్టు 29 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీలో సీతారామ కాలువ పరిధిలో వరద ముంపు బాధితుల గుడిసెలు తొలగించాలని ఇరిగేషన్ శాఖ అధికారులు హెచ్చరించారు. వరద ముంపు బాధితులు గత కొంతకాలంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. అయితే ఫారెస్టు నుంచి ఇరిగేషన్ శాఖ సీతారామ కాలువ కోసం సేకరించిన భూమిలో ఇలా అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉండటాన్ని గమనించి రెవెన్యూ, ఫారెస్టు, పోలీసుశాఖ అధికారులతో కలిసి గురువారం ఆక్రమణదారుల వద్దకు వెళ్లి గుడిసెలు తొలగించాలని ఇరిగేషన్ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చామని, అయినా గుడిసెలు తొలగించకుండా ఇక్కడ సీతారామ కాలువ పరిధిలోని భూమిని ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దార్ ముజాహిద్ ఆధ్వర్యంలో ఆర్డీవో, పోలీసుశాఖ అధికారులకు ఆక్రమణల పై వివరించడంతో ఆర్డీవో ఆదేశాల మేరకు పాల్వంచ సీఐ వినయ్ కుమార్, ఎస్సై రాజేష్, పోలీసు సిబ్బంది, ఫారెస్టు శాఖ నుంచి డీఆర్వో, ఎఫ్బీవోలు, రెవెన్యూ శాఖ నుంచి ఆర్ ఐ నర్సింహారావు, ఇరిగేషన్ శాఖ నుంచి ఈఈ, డీఈ, జేఈ లు పెద్ద సంఖ్య లో కృష్ణసాగర్ లో అక్రమంగా నిర్మించిన గుడిసెల ప్రదేశానికి వెళ్లి వాటిని తొలగించాలని హెచ్చరించారు. తమకు గడువు కావాలని కోరడంతో వారం రోజుల్లో గుడిసెలు తొలగించాలన్నారు. అనంతరం గుడిసెల వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులు నమోదు చేసుకున్నారు. ఇదిలా ఉండగా గోదావరి వరద ముంపుతో ఉండటానికి ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, తమకు శాశ్వత ఇళ్ల నిర్మాణం చేపట్టి నిరుపేదలైన తమను ఆదుకోవాలని బాధితులు గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఎన్నికల సమయంలో వచ్చిన రేవంత్ రెడ్డి లకు పలుమార్లు విన్నవించామని సమస్య పరిష్కారం కాలేదని, తాజాగా గురువారం మణుగూరులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను నిరుపేదల పోరాట కమిటీ బాధ్యులు కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ టి. వెంకటేశ్వర్లు, డీఈలు శ్రీనివాస్, నాగమల్లేశ్వరరావు, జేఈలు పృధ్వీ, రమేష్ తో పాటు నియోజకవర్గంలోని ఏడు మండలాల జేఈలు, డీఆర్వో, ఎఫ్బీవోలు, ఎఫ్ ఎస్వో లు పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్త్రాలను అందించడమే ఆకృతి లక్ష్యం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మహిళలకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే ఆకృతి షాపింగ్ మాల్ లక్ష్యం అని ఆకృతి వస్త్రాలయం యజమాని చిప్ప సత్యనారాయణ



తెలిపారు. జిల్లా కేంద్రంలో నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో రామ్ రాజ్ కాటన్ షోరూం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి షాపింగ్ మాల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.పెద్ద నగరాలలో మాదిరిగా జిల్లా కేంద్రంలో తాము నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి షాపింగ్ మాల్ నందు నాణ్యమైన అధునాతన డిజైన్లతో అన్ని రకాల డ్రెస్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిప్ప ప్రవీణ్, చిప్ప లింగమూర్తి, గుర్రం మురళి కృష్ణ, సేల్స్ మేనేజర్స్ వర్కర్స్ బొడ్డుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో బాల బాలికలకు అండర్- 9, 11, 15 లెవల్ లో చెస్ పోటీలను జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో ఎంపికైన వారిని హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు ఎల్.సతీష్ కుమార్ సెల్ నెంబర్ 9394753343లో సంప్రదించాలని తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు కృషి చేయాలి..

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి..



అనంతగిరి,ఆగస్టు 28( జనం సాక్షి)
:బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్త,నాయకుడు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు..గురువారం అనంతగిరి మండలంలోని గొండ్రియల, కొత్తగూడెం గ్రామల లో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశంలో ఆయన పాల్గొని మండల నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మొదట గొండ్రియల గ్రామంలోని ఉమామహేశ్వర ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపాల్ రెడ్డిని కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోండియాల గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షుడు గంగూరి సంతోష్, మాజీ ఎంపీటీసీ మన్నే కృష్ణవేణి హరీషు, ఉషారాణి హనుమంతరావు, కొత్తగూడెం గ్రామానికి చెందిన నాయకులు కొండలరావు , సైదులు రాము నాయక్, మండలం నాయకులు పూర్ణచంద్రరావు అఫ్జల్ మాజీ సర్పంచ్ బుజ్జీ శ్రీనివాస్ , భూక్యా బోస్, ఎస్ డి సైదా, ఏడుకొండలు, ధన్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎం ఎల్ ఏ మట్టా రాగమయి దయానంద్

పెనుబల్లి, ఆగస్ట్ 29(జనంసాక్షి):
పెనుబల్లి మండలంలో గురువారం సత్తుపల్లి ఎం ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటించారు.పర్యటనలో భాగంగా పెనుబల్లి రైతు వేదిక వద్ద పెనుబల్లి మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన 98 మంది లబ్దిదారులకు రూ. 27,13,000ల చెక్కులను, కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ కి సంబంధించిన ఒక లబ్దిదారురాలికి రూ.100116ల చెక్కును రాగమయి దయానంద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏ ఎం సి చైర్మన్ నీరజా ప్రభాకర్ చౌదరి, స్థానిక అధికారులు,పెనుబల్లి మండలానికి చెందిన లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా యూత్, ఎన్ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.



## పదవి విరమణ సందర్భంగా.. ఉపాధ్యాయునికి ఘన సన్మానం ..

బూర్గంపహాడ్ ఆగష్టు 29 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న బాదావత్ దేవా సింగ్ ఈనెల 31వ తేదీన పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో ముందుస్తుగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాదావత్ దేవ సింగ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలు, రమేష్, సీతారాం, హరిలాల్, రూప్లా, హెల్త్ కోఆర్డినేటర్ రమా, నాలుగో తరగతి ఉద్యోగులు సాదిక్, పార్వతి, ముత్తమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన పవిత్రోత్సవాలు

### 108 కలశములతో అభిషేకం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవములు గురువారంతో ముగిశాయి.ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో యాగశాలలో మహా పూర్ణాహుతి నిర్వహించిన అర్చక బృందం సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు రామానుజాచార్యులు స్వామివారికి 108 కలశములతో పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్లరసాలతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించారు.భక్తులు గోవింద నామస్మరణ భజనలు, కీర్తనలు పాడి తన్మయత్వంతో పులకించారు.తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఉభయదారులకు వేద ఆశీస్సులు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం,టివిస్వి సత్యనారాయణ, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మంజుల, లక్ష్మీ, అరుణ,సరోజ, వనజ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వ్యవహారిక భాషా దినోత్సవం

భద్రాచలం, ఆగస్టు 29 (జనం సాక్షి):
ప్రభుత్వ డిగ్రీ, పి.జి స్వయం ప్రతిపత్తి కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని వ్యవహారిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డా. జాన్ మిల్టన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, వ్యవహారిక భాష గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తెలుగు విభాగాధిపతి డా. కపిల భారతి, తెలుగు అధ్యాపకులు డా. నందూరి రాంబాబు, వీరన్న, చరిత్ర అధ్యాపకులు డా. కిరణ్ కుమార్, రసాయనశాస్త్ర అధ్యాపకులు సుధాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతరులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెంకట్రావు



భద్రాచలం, ఆగస్టు 29 (జనం సాక్షి): పట్టణంలోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయం లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేపట్టారు. చర్ల మండలం లక్ష్మి కాలనీ కి చెందిన సమ్మయ్య కి ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా అక్షరాల ఎనిమిది వేల రూపాయలు (8,000రూ,,లు) చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు సంబంధితలకు అందజేసారు. బాధితుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రామయ్య సేవలో తరించిన రాధాకృష్ణ మాష్టారు ధన్యజీవి

**భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ బూసిరెడ్డి**

భద్రాచలం ఆగస్టు 29 (జనం సాక్షి):
భద్రాద్రి రామయ్య సేవలో తరించిన శేషం రాధాకృష్ణమూర్తి మాస్టారు ధన్యజీవి అని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. గురువారం మాస్టారు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీతారామచంద్ర స్వామి వారికి మేలు కొలుపులు, సుప్రభాతం, దర్బార్ సేవ, పవళింపు సేవా కార్యక్రమాలను తన 14వ ఏట నుంచి 70 వ సంవత్సరం వరకు నిర్విరామంగా కొనసాగించారని, భక్త రామదాసు తీసుకొచ్చిన హరిదాసు వ్యవస్థలో వంశపారంపర్య వ్యవస్థలో ఆఖరివారనీ, తొమ్మిది పదులు దాటిన మాస్టారు మృతి కి చింతిస్తున్నామని వారి పవిత్ర ఆత్మకు శాంతి సద్గతులు కలగాలని ఆయన ప్రార్థించారు.





## శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయ కేతనం

భద్రాచలం, ఆగస్టు 20 (జనం సాక్షి):
కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన 2వ,4వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన 4వ,2వ సెమిస్టర్ విద్యార్థుల్లో ఓ.సోనీ సరియు యమ్.సి.సియస్ (8.98), బి.దీపిక యమ్.పి.సియస్(8.88), డి.వేద వర్శిత బి.కామ్( 8.76), సిహెచ్.సాగరిక బి.కామ్(8.67),వై.గగన బి.జెడ్.సియస్ (8.43), బి.అరవింద్ రెడ్డి బి.జెడ్.సి(8.43), షేక్.నజీమా బేగం యమ్.పి.సియస్(8.11),తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు కందుల రవికుమార్, సిద్దార్థ శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డి.నరేష్ కుమార్, అకడమిక్ ఇంచార్జ్ బి.రఘు విద్యార్థులను అభినందించారు.

## బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

భద్రాచలం, ఆగస్టు 29 (జనం సాక్షి):
బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బషీర్బాగ్ వద్ద జరిగిన పోలీస్ కాల్పుల్లో వీర మరణం పొందిన అమరవీరులు సత్తెనపల్లి రామకృష్ణ ,విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి తమ ప్రాణాలను సైతం అర్పించిన వీరోచిత పోరాటం విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డ, కారం పుల్లయ్య పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శ వర్గ సభ్యులు వైవి రామారావు తదితరలు పాల్గొన్నారు.

## కొండంగుల బోడులో ఘనంగా బోనాల ఉత్సవాలు



టేకులపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి): టేకులపల్లి మండలంలోని మద్రాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల కొండంగుల బోడు గ్రామంలో గ్రామ దేవతలకు బోనాల సమర్పణ గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు,యువతులు బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపుగా మేళ తాళాలతో, నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలను గ్రామ చివరన గల గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి గుడికి చేరుకొని సమృద్ధిగా పంటలు పండాలని, ఆయురారోగ్యాలతో గ్రామం వెలిసిల్లాలని మొక్కులు చెల్లించారు. ఈ బోనాల వేడుకను కొండంగలబోడు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఎంతో ఆనందంగా జరుపుకున్నారు.



# ముమ్మరంగా రైతు రుణమాఫీ దరఖాస్తుల నమోదు ప్రక్రియ

బోనకల్ ,ఆగస్టు 29 ( జనంసాక్షి):
బోనకల్ మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి చే గురువారం నిర్వహించబడింది.
ఆళ్లపాడు గ్రామంలో నిర్వహించిన సర్వే లో మొత్తం 110 రైతు కుటుంబ సభ్యులకు గాను, 80 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది.
షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి , వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని వారు వివరించారు.
షెడ్యూలు ప్రకారం శుక్రవారం అనగా ఆగస్టు 30వ తేదీ నాడు బోనకల్ రైతు వేదిక నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం బోనకల్ రెవెన్యూ పరిధిలోని రైతులకు నిర్వహించడం జరిగుతుంది కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, షేక్ హుస్సేన్ సాహెబ్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

## మీడియాకు తెలిపిన జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి

చంద్రుగొండ, ఆగస్టు 29(జనంసాక్షి ):
పోలీసులకు చిక్కకుండా గ్రామాలలో దొంగతనాలకు పాల్పడున్న వ్యక్తి పట్టుబడినట్టు జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి గురువారం తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. చుంచుపల్లి మండలం పెనగడప పంచాయతీ, మర్రిగూడెంలో నివాసముండే గుత్తి కోయ గుంపుకు చెందిన మడివి భద్రయ్య బుధవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఎస్సై స్వప్న, సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని రేపల్లెవాడలో ఆంజనేయ స్వామి ఆలయంలో జూన్ నెలలో దొంగతనానికి పాల్పడినట్లు పట్టుబడిన వ్యక్తి ఒప్పుకున్నాడు. అన్నపురెడ్డిపల్లి, సుజాతనగర్,మండలాల్లోని గ్రామాలలో జరిగిన దొంగతనాలతో సంబంధం ఉన్నట్లు అంగీకరించాడు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వప్న, సిబ్బంది అశోక్, కోటి లను సిఐ అభినందించారు.



# పిఓడబ్ల్యు రాష్ట్ర ఏడవ మహా సభలను జయప్రదం చేయండి

టేకులపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి):
ఆగస్టు-31 సెప్టెంబర్ 1,2 తేదీలలో హైదరాబాద్ లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర7వ మహాసభలను జయప్రదం చేయాలని పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పూసం రుక్కమ్మ అన్నారు. గురువారం బోడు కొత్తగూడెంలోపోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా, సామాజిక,ఆర్థిక, రాజకీయ,సాంస్కృతిక రంగాల్లో స్త్రీ,పురుష సమానత్వం కోసం,శ్రామిక వర్గ మహిళల విముక్తి కోసం పిఓడబ్ల్యు పనిచేస్తుందని అన్నారు. మహిళలు అర్ధరాత్రి సురక్షితంగా ఇంటికి చేరిన ప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు దశాబ్దాలు గడిచిన దేశంలో, రాష్ట్రంలో మహిళ లు, బాలికలపై లైంగిక హింస,అత్యాచారాలు రోజు రోజుకు పెరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వం మణిపూర్లో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళలను నగ్న ప్రదర్శనలు చేశాయని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ కోల్కత్తాలో మహిళా ట్రైని డాక్టర్ మౌమితను అత్యంత కిరాతకంగా చిత్రహింసలకు గురిచేసి అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని రుక్కమ్మ డిమాండ్ చేశారు. అనేక సమస్యలతో బాధపడుతున్న మహిళలు స్త్రీ,పురుష సమానత్వం కోసం పోరాడుతూనే నవ సమాజ స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ లో పిఓడబ్ల్యు రాష్ట్ర మహాసభల సందర్భంగా ఆగస్టు 31న జరుగు భారీ ప్రదర్శన,బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకులు పాయం సుగుణ,గుమ్మడి అనసూయ, పాయం యశోద, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం

పెనుబల్లి, ఆగస్ట్ 29 (జనంసాక్షి):



పెనుబల్లి మండలం బయన్న గూడెం గ్రామ పంచాయతీ లోగురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంను, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు ఋణ మాఫీ విషయంలో ఉన్న సందేహాలు నివృత్తి చేసారు,ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు కె. నరేష్, శ్రీమతి లక్ష్మి భవాని, జి. నాగరాజు, సి హెచ్ బుచ్చి బాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం

**ఖమ్మం, (జనం సాక్షి):**
భారత మేటి హాటి హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవాన్ని గురువారం త్రివేణి పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే గాక క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్సం, దీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# శాంతి నిలయంలో ఘనంగా సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు

## దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం

బోనకల్, ఆగస్టు 29, (జనంసాక్షి):
బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని దివ్యాంగుల నిలయమైన శాంతి నిలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క కుమారులు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలను దివ్యాంగుల మధ్యన ఆత్మీయ అనుబంధంతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ పెద్దలతో పాటు, ఈ దివ్యాంగుల ఆశీస్సులతో సూర్య విక్రమాదిత్యకు మంచి జరగాలని శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు , కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, బిపి నాయక్ ,గుగులోతు రమేష్, బద్రు నాయక్ ,పాసంగులపాటి కోటేశ్వరరావు ,బంధం నాగేశ్వరరావు, అంతోటి వెంకటేశ్వర్లు ,పలువురు కాంగ్రెస్ నాయకులు , వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ సిఐ గా బాధ్యతలు స్వీకరణ

**లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 29 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐగా ఏ. రమాకాంత్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ బెల్లం సత్యనారాయణ ఖమ్మం ట్రాఫిక్ కు బదిలీ కావడం తో ఆయన స్థానంలో సీఐఏ రమాకాంత్ నియమితులైనారు. గురువారం రోజు లక్ష్మీదేవి పల్లి టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి చేరుకొని ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గంజాయి, మట్కా, గుట్కా, పేకాట, పిడిఎస్ రైస్,ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు ఏవైనా



అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలని తీసుకువచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐలు జలకం ప్రవీణ్, రామారావు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పెద్దగోపతి స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం

**కొణిజర్ల, (జనంసాక్షి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గోపతిలో 12వ జాతీయ క్రీడా దినోత్సవమును,వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు షేక్. రంజాన్ ఆధ్వర్యంలో నిర్వహించినైనది. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె మార్క్ క్రీడా పతాకమును ఆవిష్కరించారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మేజర్ ధ్యాన్చంద్ పటమునకు పూలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమమును పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కు అధ్యక్ష నిర్వహించినైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకుంటామని మేజర్ ధ్యాన్ చందు గొప్ప హాకీ కీడాకారుడని, భారతదేశంలో ఒలంపిక్ నందు బంగారు పతకాలు గెలుచుకొని, హాకిని జాతీయ క్రీడాభివృద్ధిగా చేసేటందుకు విశేషంగా కృషి చేసిన వారిలో ముఖ్యులు ధ్యాన్ చంద్ అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి మన దేశం ఔనిత్యాన్ని కాపాడాలని , అందరికీ క్రీడా దినోత్సవం శుభకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు రంజాన్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ ఒక భారతీయ హాకీ కక్రీడాకారుడని, హాకీ కెరీర్ లో ప్రపంచంలో అతిపెద్ద క్రీడాకారులలో ఒకరిని గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచే వారని, భారతదేశానికి హాకీ లో 1928,19 32,1936 ఒలంపిక్ లలో బంగారు పతకాలు సాధించి ఒక స్వర్ణయంగా పరగాణించబడిందన్నారు. వ్యాయామ విద్య అనేది శారీరికంగా, మానసికంగా విజ్ఞానం అందించి ఐక్యతని పెంచుతూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవటానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి , బహుమతులు ఇవ్వనైనది.ఈ





కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, కేవీఎల్ నరసింహారావు, ఇస్మాయిల్ , కటారి శ్రీనివాసరావు , రమేష్, శ్రీనివాస్ ,భావ సాన్, వెంకటేశ్వరరావు, గురవయ్య, అంజనా దేవి, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శైలజ, శ్రీలత , లలితా, మైబు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారు.

## జీవవైవిధ్య అభివృద్ధికి మొక్కలు నాటే కార్యక్రమము

- మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ, ఐటిసి ఎంఎస్ కె వారి ఆధ్వర్యంలో..



**బూర్గంపహాడ్ ఆగష్టు 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలో ఐటిసి - ఎంఎస్ కె, మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ వారి సంయుక్త ఆధ్యర్యంలో జీవవైవిధ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చెరువు కట్టంలపైన, పల్లె ప్రకృతి వనంలో, క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇరవెండి క్రీడా ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ తాతారావు, ఎంపీడీవో జములా రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణాన్ని రక్షించాలని, మొక్కలు నాటడం మంచి కార్యక్రమమని, జీవవైవిధ్యం అభివద్ధి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి - ఎంఎస్ కె మేనేజర్ జయ ప్రకాష్ రామ స్వామి, గీతా, ఐటిసి మేనేజర్ చంగలరావు, గ్రామపెద్దలు ఎంపియుపిఎస్ పాఠశాల హెడ్మాస్టర్, విద్యార్థులు, మైరాడ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రాజెక్ట్ కో- డైరెక్టర్ అజయ్, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా విముక్తి కోసం పీఓడబ్ల్యు పనిచేస్తుంది

¤ జిల్లా నాయకురాలు యనగంటి స్వరూప




**ఆళ్లపల్లి ఆగష్టు 29 (జనంసాక్షి):**
మహిళా విముక్తి కోసం పీఓడబ్ల్యు పనిచేస్తుందని ఆ సంఘ జిల్లా నాయకురాలు యనగంటి స్వరూప అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో పీఓడబ్ల్యు రాష్ట్ర ఏడవ మహాసభను జయప్రదం చేయాలని పోస్టర్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా సామాజిక ,ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో స్త్రీ ,పురుషులు సమానత్వమని మహిళల విముక్తి కోసం పీఓడబ్ల్యు పనిచేస్తుందని తెలిపారు. మహిళా అర్ధరాత్రి సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లుగా, మహాత్మా గాంధీ చెప్పిన మాటలు నెరవేర్చినట్లుగా ఉంటుందన్నారు. మహిళలు, బాలికలపై, లైంగిక, హింస ,అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మధ బిజెపి ప్రభుత్వం మణిపూర్లో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళలను నగ్నంగా ప్రదర్శన చేశాయని విమర్శించారు. పశ్చిమబెంగాల్ కోలోకత్త మహిళా ట్రైన్ డాక్టర్ మౌమితను అత్యంత కిరాతకంగా చిత్రహింస గురిచేసి అత్యాచారం చేసిన నేరస్తులు కఠినంగా శిక్షించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈనెల 31న జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క , ప్రీతి, సుజాత అనురాధ , నరసింహ, సౌజన్య, రాణి, శ్యామలాదేవి , సమ్మక్క ,వెంకటనరసమ్మ, మమత , కృష్ణవేణి , అనసూయ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా విముక్తి కోసం పీఓడబ్ల్యు పనిచేస్తుంది

-జిల్లా నాయకురాలు యనగంటి స్వరూప

ఆళ్లపల్లి ఆగష్టు29( జనంసాక్షి)
మహిళా విముక్తి కోసం పీఓడబ్ల్యు పనిచేస్తుందని ఆ సంఘ జిల్లా నాయకురాలు యనగంటి స్వరూప అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో పీఓడబ్ల్యు రాష్ట్ర ఏడవ మహాసభను జయప్రదం చేయాలని పోస్టర్ ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా సామాజిక ,ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో స్త్రీ ,పురుషులు సమానత్వమని మహిళల విముక్తి కోసం పీఓడబ్ల్యు పనిచేస్తుందని తెలిపారు. మహిళా అర్ధరాత్రి సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లుగా, మహాత్మా గాంధీ చెప్పిన మాటలు నెరవేర్చినట్లుగా ఉంటుందన్నారు. మహిళల్కు, బాలికలపై, లైంగిక, హింస ,అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మధ బిజెపి ప్రభుత్వం మణిపూర్లో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళలను నగ్నంగా ప్రదర్శన చేశాయని విమర్శించారు. పశ్చిమబెంగాల్ కోలోకత్త మహిళా ట్రైన్ డాక్టర్ మౌమితను అత్యంత కిరాతకంగా చిత్రహింస గురిచేసి అత్యాచారం చేసిన నేరస్తులు కఠినంగా శిక్షించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈనెల 31న జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క , ప్రీతి, సుజాత అనురాధ , నరసింహ, సౌజన్య, రాణి, శ్యామలాదేవి , సమ్మక్క ,వెంకటనరసమ్మ, మమత , కృష్ణవేణి , అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఐశ్వర్యమే ఆరోగ్యం – ఆరోగ్యమే ఐశ్వర్యం

## మండల వైద్యాధికారి డా. దినేష్

టేకులపల్లి, ఆగస్టు 29 (జనం సాక్షి): వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బారిన పడకుండా వ్యాధులపై అవగాహన పెంచుకొని సాధ్యమైనంత వరకు ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఆరోగ్యకరంగా జీవించడపై ప్రజలు దృష్టి సారించాలని అలాంటప్పుడే ప్రజలందరికీ ఐశ్వర్యమే ఆరోగ్యం – ఆరోగ్యమే ఐశ్వర్యంగా ఆనందంగా గడుపుతారని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ సూచించారు. సులానగర్ పిహెచ్సి ఆధ్వర్యంలో గురువారం వైద్య సిబ్బంది బద్దు తండా, రామచంద్రుని పేట, జి కొత్త తండా, కోయగూడెం, చింతోని చలక తండా, బేతంపూడి, రాజారాం తండా, వజ్జోని గూడెం గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ వారిచ్చే సూచనలు సలహాలను పాటించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ, నాగు బండి వెంకటేశ్వర్లు, ఇల్లందు డివిజన్ క్షయ వ్యాధి పర్యవేక్షణ అధికారి శంకర్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి,హారిక, రుక్సానా, చందన, శైలజ, ఏఎన్ఎంలు కమల, నాగలక్ష్మి, ఎల్లమ్మ, రమా కుమారి, సుజాత,వెంకటరమణ,స్రవంతి,స్వప్న, సుజాత, అరుణాదేవి,లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.







# కొలనుపాక లో గవర్నర్ విష్ణు దేవ్ వర్మకు ఘనస్వాగతం

◆ సోమేశ్వర ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గవర్నర్

భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 29 (జనంసాక్షి)
ఎంతో ప్రాశస్థి తో చారిత్రాత్మక ప్రాముఖ్యత చరిత్ర కలిగిన కొలనుపాక లోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్నరు. వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సాంప్రదాయ పద్ధతుల్లో స్వాగతం పలికారు. గురువారం ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లాలోని త పుణ్యక్షేత్రమైన స్థలపాకను గవర్నర్ సందర్శించి పూజలు నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ హనుమంతు కి జండేగా, భువనగిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర లో ఘన స్వాగతం పలికారు .ఎలాంటి ఇబ్బందులు తలఎత్తకుండా యంత్రాంగం అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. పోలీసు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సందర్భంగా ప్రత్యేక యాదాద్రి భువనగిరి జిల్లా



ప్రత్యేకత ప్రాముఖ్యతను సంతరించుకు నే తరహాలో దేవాలయాలు దానికి తోడు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే కోలాటాలు, బోనాలు, బతుకమ్మలతో గవర్నర్ కు మహిళలు ఘన స్వాగతం పలికారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

◆ సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
◆ అక్రమ గంజాయి రవాణా కోసం నిత్యం తనిఖీలు
◆ పగలు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలి
◆ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్



దేవరకొండ, ఆగష్టు 29(జనం సాక్షి)
దేవరకొండ పోలీస్ స్టేషన్ ను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్. గురువారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు.పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి అడిగి తెలుసుకుని, పలు రికార్డులు,రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ, ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలని, సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహులకు అవగాహన పెంచాలని, రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. అక్రమ గంజాయి రవాణా జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పగలు,రాత్రి 24/7 పెట్రోలింగ్ మరియు బీట్లు నిర్వహించాలని పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకొవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరి%శీ%చి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని,అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట దేవరకొండ డి.యస్.పి గిరిబాబు, సిఐ యస్.ఐ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉన్నత విద్య

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు ప్రారంభం**

**ఈ నెల 31 లోగా ట్యూషన్ ఫీజు చెల్లించాలి:ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డాణం**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తుందని డాక్టర్ బీఆర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన అభివృద్ధి కేంద్ర డైరెక్టర్, సామాజిక శాస్త్రం డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డాణం తెలిపారు.బీఆర్ఏఓయు అడ్మిషన్ ప్రక్రియ ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిగ్రీ, పీజీ , డిప్లమో సర్టిఫికెట్ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31 లోగా ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చని చెప్పారు.రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓ వరమన్నారు.గత 44 సంవత్సరాలుగా అన్ని వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.యూనివర్సిటీ నాక్ - ఏ గ్రేడ్ ను కూడా సాధించిందని తెలిపారు.కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేస్తున్నట్లు చెప్పారు.యూనివర్సిటీ వెబ్ సైట్ ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు.యూజీ ద్వితీయ, తృతీయ సంవత్సరం, పీజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు కూడా ఈనెల 31 వరకు అవకాశం ఉందన్నారు. టీజీఎస్ పీఎస్, సివిల్స్ స్థాయి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా పాఠ్యపుస్తకాలను



రూపొందించినట్లు తెలిపారు. డిగ్రీ పూర్వ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించ లేకపోయిన వారు 2016-17 నుంచి 2023-24 వరకు, పీజీ ద్వితీయ సంవత్సరం 2023-24 వరకు గల పాత బ్యాచ్ ల విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజులు చెల్లించవచ్చున్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, సైన్ అండ్ టెక్నాలజీలలో పలు కోర్సులు రూపొందించినట్లు తెలిపారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఈ.సుధారాణి ఫోన్ ద్వారా అడ్మిషన్లు ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి: సిపిఎం

నేరేడుచర్ల, ఆగస్టు 29 (జనంసాక్షి ): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన వాగ్దానమైన రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ వర్తింప చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నేరేడుచర్ల తాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ,తాశీల్దార్ సైదులు గౌడ్ కు మెమోరాండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి డిసెంబర్ 2023 వరకు రుణాలు తీసుకున్న రైతులందరికీ,బ్యాంకుల్లో సమస్యలు ఉండి రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్,పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి,మచ్చ సోమయ్య, అలవాల శ్రీధర్,ఎడ్ల సైదులు, మిర్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.




# కేటీఎస్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

దేవరకొండ, ఆగష్టు 29 (జనం సాక్షి)
విద్యార్థులకు విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి కూడా అవసరమని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సీమర్ల రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించు కొని గురువారం పాఠశాల ఆవరణలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ వరుసగా మూడు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ద్యాన్‌చంద్ పుట్టినరోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆటల్లో




రాణించాలని అన్నారు.ధ్యాన్‌చంద్ 117వ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సాన్ని పురస్కరించుకొని హాకీ మాంత్రి కుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మా పాఠశాల క్రీడలకు మద్దతుగా నిలుస్తూ యువతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వడ్డీ చాటున.. వసూళ్ళు

◆ప్రభుత్వం కల్పించిన రుణమాఫీని సొమ్ము చేసుకుంటున్నా వైనం

◆సర్కారునిబంధనలో అవగాహన లేని అమాయక రైతులే లక్ష్యంగా దోపిడి..

◆కాగితాల ఖర్చులు అంటూ దోపిడి..




**నిడమనూరు జనం సాక్షి ఆగస్టు 28**

రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన రైతు రుణమాఫీ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు,బ్యాంకర్లకు అనధికారికంగా కాసుల వర్షం కురిపిస్తుంది. అధికారులు కొందరు తమ తెలివితేటలను ప్రదర్శిస్తూ రైతుల నుండి ఆయా రూపంలో వసూలు చేసే ప్రక్రియను గుట్టుగా సాగిస్తున్నట్లు తెలుస్తుంది. రుణం పొందిన రైతులు తమ పిఏసిఎస్ లు,మండల కేంద్రంలోని ఇతర బ్యాంకు అధికారులు ప్రదర్శిస్తున్న విదానాలను ప్రశ్నించలేక తమలో తామే నలిగిపోతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు పొందిన అన్నదాతలకు పంట రుణాలను వడ్డీతో సహా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించి రైతులకు ఋణా విముక్తి కల్పించింది. ఈ అవకాశాన్ని అదునుగా భావించిన అధికారులు కొందరు తమ మాయజాలాన్ని ప్రదర్శిస్తూ రైతుల పేరుట వడ్డీ రుణాలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే 12 డిసెంబర్ 2018నుండి 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలపై ప్రభుత్వం వడ్డీతో సహా మాఫీ అని ప్రకటిస్తే దీనికి సంబంధించి గత సంవత్సరం కూడా వడ్డీ చెల్లించాలని కొంతమంది బ్యాంకు, పిఏసిఎస్ అధికారులు రైతులను ముప్పు తిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్లు తాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో తీసుకున్న రుణాలకు కూడా వడ్డీ చెల్లించాలని లేనిపక్షంలో ప్రభుత్వ మంజూరు చేసిన రుణం సైతం రైతు ఖాతాలో మాఫీ రూపంలో జమ కాదని చెబుతూ తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు సెంట్రల్ బ్యాంక్,ఏపీజీవిపి బ్యాంక్ లో రుణం పొందిన రైతులు కొందరు బ్యాంకర్ల వ్యవహార సరళి గమనిస్తూ అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వం అన్నదాతలకు ఇచ్చిన హామీ ప్రకారం డిసెంబర్ 9 2023 వరకు రుణమాఫీ చేయాలి చేస్తున్నామని ప్రకటించడంతో డిసెంబర్ 10 తేదీ నుండి ఇప్పటి వరకు సుమారు 8 మాసాలు వడ్డీ అదనంగా రైతులు రుణమాఫీ కోసం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు గత ఏడాది పంట రుణాలపై కూడా వడ్డీ కట్టాలంటూ అధికారులు వత్తిడి చేస్తుండడంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా రైతుల నడ్డి విరుస్తున్నారు. దీంతో కొంతమంది ప్రభుత్వా నిబంధనలు అర్థం కాని అమాయక రైతుల నుండి వడ్డీని వసూలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. బ్యాంకుల వలలో చిక్కుతూ అన్నదాత ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈ తంతు ఆన్లైన్ విధానం లేని పిఏసిఎస్ లో గుట్టుగా వసూళ్లకు తెరలేపుతున్నట్లు వినికిడి. కట్టిన వడ్డీ డబ్బులు రైతు ఖాతాలో తిరిగి ప్రభుత్వం జమ చేస్తుందని అన్నదాతలను బూరడి కొట్టిస్తున్నారు. లేకుంటే రుణం మాఫీ కాదని పరోక్షంగా అధికారులు అన్నదాతలకు హెచ్చరికలు జారీ చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నట్లు సమాచారం ఇలా అక్రమంగా వడ్డీని రైతుల దగ్గర నుండి కట్టించుకుంటున్న పిఏసిఎస్ అధికారులను లను గుర్తించి జిల్లా పాలనాధికారి, శాఖకు సంబంధించిన ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే కొందరు అన్నదాతలు ఆర్థికంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**డి సి ఓ పత్య నాయక్ వివరణ**

2018 డిసెంబర్ 12 నుండి డిసెంబర్ 9 2023 వరకు ప్రభుత్వం వడ్డీతో సహా రుణాలు మాఫీ చేయడం జరిగిందని డీసీఓ తెలిపారు. అయితే కొంతమంది రైతుల ఖాతాలకు సంబంధించి 2018 కంటే ముందు ఉన్న రుణాలపై బాకీ పడ్డ వడ్డి మాత్రం చెల్లించాల్సి ఉంటుందే తప్ప అలా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 వరకు గల బాకీల పై ఉన్న వడ్డీని అక్రమంగా రైతుల నుండి వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని డిసిఓ అన్నారు.

# తక్షణమే రూ 13 వేల కోట్లు విడుదల చేయాలి

**షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి**

**గ్రామసభల ద్వారా టెక్నికల్ సమస్యలు పరిష్కరించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 29 (జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కోసం తక్షణమే 13 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు.గ్రామ సభల ద్వారా టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో నర్సింహ మాట్లాడుతూ సగం మంది రైతులకే రుణ మాఫీ కావడం వల్ల మిగతా సగం మంది రైతులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ అన్ని పనులు మాని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 మాసాల అవుతున్న రెండు సీజన్లకు రైతు బరోసా డబ్బులు ఇవ్వకుండా తాత్సార్యం చేస్తుందన్నారు. జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న ఈ తరుణంలో కరెంటు కోతలను నివారించే నాణ్యమైన కరెంటును 24 గంటల పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం బొమ్మలరామారం మండల కార్యదర్శి రాకల శ్రీశైలం, నాయకులు ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి, అబ్దుల్లాపురం వెంకటేష్ , వనం రాజు,సిలివేరు ఎల్లయ్య, కొండా అశోక్, కూకుట్ల కృష్ణ, చింతల శివ, వడ్డబోయిన వెంకటేష్, మచ్చ భాస్కర్, ఐతరాజు కిష్టయ్య, పండాల మైసయ్య, బోడ ఆంజనేయులు బందెల ఎల్లయ్య, మోకు దేవేందర్ రెడ్డి, రంగా కొండల్, కదారి కృష్ణ, ముత్యం ప్రకాష్, పాలడుగు రవి , గోరేమియా పాల్గొన్నారు.



### అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల

# రుణమాఫీ చేయాలి..

**బుర్ర శ్రీనివాస్.. సిపిఎం మండల కార్యదర్శి..**

తుంగతుర్తి ఆగస్టు 29 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలంటూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత 567 జీవో ప్రకారం షరతులతో కేవలం 40 శాతం మందికే ఈ రుణమాఫీ వర్తించిందని దీనివల్ల రైతులు అనేకమంది నిరోత్సాహంతో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడం చేత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలుచేసి తమ నిజాయితీని చాటుకోవాలని అన్నారు రైతు రుణమాఫీ రేషన్ కార్డులో సంబంధం లేకుండా తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ వేయాలన్నారు రైతులు సేద్యం చేసుకున్న భూములకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టుకున్నారని వెంటనే రైతు భరోసా ద్వారా ఇచ్చే డబ్బులను చెల్లించాలని అన్నారు రైతులందరికీ రుణమాఫీ వర్తించేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య జాజుగల ముత్తయ్య ఉప్పుల సోమయ్య విష్ణుమూర్తి దేవరాజు ఓరుగంటి అంతయ్య వెంకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**బుర్ర శ్రీనివాస్... సిపిఎం మండల కార్యదర్శి..**

తుంగతుర్తి ఆగస్టు 29 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలంటూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత 567 జీవో ప్రకారం షరతులతో కేవలం 40 శాతం మందికే ఈ రుణమాఫీ వర్తించిందని దీనివల్ల రైతులు అనేకమంది నిరోత్సాహంతో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడం చేత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలుచేసి తమ నిజాయితీని చాటుకోవాలని అన్నారు రైతు రుణమాఫీ రేషన్ కార్డులో సంబంధం లేకుండా తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ వేయాలన్నారు రైతులు సేద్యం చేసుకున్న భూములకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టుకున్నారని వెంటనే రైతు భరోసా ద్వారా ఇచ్చే డబ్బులను చెల్లించాలని అన్నారు రైతులందరికీ రుణమాఫీ వర్తించేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య జాజుగల ముత్తయ్య ఉప్పుల సోమయ్య విష్ణుమూర్తి దేవరాజు ఓరుగంటి అంతయ్య వెంకులు తదితరులు పాల్గొన్నారు



## మహిళలపై అగాయత్యాలకు పాల్పడితే
# కటినంగా శిక్షించాలి

స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. ఇంట్లో,పని చేసే చోట,కార్యాలయాల్లో,విద్యాసంస్థల్లో ఏదోరకంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది, దాడులు జరుగుతూనే ఉన్నవి అని,అలాంటి సంస్కృతి మారాలని ఒక మహిళగా అవేదన వ్యక్తం చేశారు.మహిళను గౌరవించాలి,ఆమెకు తగిన ప్రాధాన్యం ఉండాలని అన్నారు.మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి, కోదాడ పట్టణంలో,నియోజకవర్గంలో ఈవ్ టీజింగ్ లేకుండా చేయడంలో షీటీమ్స్ బాగా పని చేయాలని కోరారు.ఫిర్యాదులపై త్వరగా స్పందించి బాధిత మహిళలకు బరోసా కల్పించాలని కోరారు. కళాశాలలు, కాలనీలు,అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీటీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని,మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాము,పూర్తి స్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు.షీటీమ్స్ సిబ్బంది కళాశాలలు, కాలనీల్లో మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు, ఈవ్ టీజింగ్ జరిగే ప్రాంతాలు గుర్తించి సాధారణ పౌరుల్లాగా కలిసిపోయి ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలు గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా దాడులకు సంభందించిన మహిళలు దైర్యంగ పిర్యాదు చేయాలి అని కోరారు. అవసరాన్ని బట్టి పిర్యాదు యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.పిర్యాదు చేయడానికి 8712686056 కు ఫోన్ చేయవచ్చు అలాగే దయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,మునిసిపల్ చైర్పర్సన్,కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి,సిఐ లు రజిత రెడ్డి,రాము,చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,ఎస్ఐ లు, షీ టీమ్స్ సిబ్బంది,పోలీసు సిబ్బంది ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

పాత్ర పోషించాలని తెలిపారు.అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు.ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ఒక్కరు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ బిఎస్.లత, అర్డిఓ వేణుమాదవ్, జడ్పీ సీఈవో అప్పారావు,డిపిఓ యాదగిరి, నారాయణరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ ఎన్ పి ఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో మూడు దఫాలుగా చర్చలు జరిపామని, చర్చల్లో భాగంగా ఒక హైపవర్ కమిటీ ఇన్ ఏర్పాటుచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రూట్ క్లియర్ చేసినట్టు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి తో రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల మంజూరి విషయంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత అక్రిడేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా 25వేల పైచిలుకు ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఉన్నందున ఈలోపు నూతన అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక అక్రిడేషన్లు ఉన్నట్లు తెలిపారు . హైదరాబాద్ జర్నలిస్ట్ సొసైటీ 70 ఎకరాల స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పట్ల నిబద్ధత గా ప్రభుత్వం ఉందన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని రహదారి బంగ్లాలో ఆయనకు ఘన స్వాగతం పలికి మీడియా అకాడమీ చైర్మన్ హోదాలో మొట్టమొదటిసారిగా హుజూర్ నగర్ విచ్చేసిన కే శ్రీనివాస్ రెడ్డిని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం హుజూర్ నగర్ లో టియు డబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోల ఉదయభాను ఫోటు ఉపేందర్ లకు ఇటీవల వివాహం జరగగా ఆ దంపతులను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. ఈ సమావేశంలో ఎన్. నరేందర్ రెడ్డి , బసవోజు శ్రీనివాసచారి, షేక్ జాన్ బాషా, దేవరం వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, ఇట్టి మల్ల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, షేక్ నాగుల్ మీరా, బాదే రాము, మల్లం వెంకటేశ్వర్లు, ఆత్కూరు వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాలయాపనకోసమే రుణమాఫీ పై సర్వే

**ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి...**

**తాటికొండ సీతయ్య... టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు**

తుంగతుర్తి ఆగస్టు 29 (జనం సాక్షి)

ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రభుత్వం చేయకుండా సర్వే పేరుతో కాలయాపన చేస్తుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ కేవలం సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు మిగతా సగం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా కేవలం సర్వే పేరుతో కాలయాపన చేస్తుందన్నారు ఇప్పటికే ఖరీఫ్ సీజన్ పూర్తి కావచ్చిందని వరి నాట్లు పూర్తి అయినా ఇప్పటికి చాలామంది రైతులకు రుణమాఫీ వర్తించలేదని అన్నారు. అంతేకాక రైతు భరోసా నిధులు కూడా విడుదల కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయకపోవడంతో రైతులు వేసిన పంటలు నీరు లేక నిండిపోతున్నాయని అన్నారు. దీంతో చాలామంది రైతులు కాంగ్రెస్కు ఓటేసి మోసపోయామనే భావనలో ఉన్నారని అన్నారు రైతు భరోసా రాకపోవడం వలన వ్యవసాయ పెట్టుబడికి వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చి పెట్టామని.. తీరా చూస్తే సరిగా వర్షాలు పడక.. కాలువల ద్వారా నీళ్లొస్తాయని ఆశ పడితే ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల నీళ్లు రాక పొలాలు ఎండి పోతున్నాయని రైతంగం ఆవేదన చెందుతున్నారు అని అన్నారు.ముఖ్యమంత్రి చెప్పిన పెన్షన్.. గ్యాస్ సబ్సిడీ.. మహిళలఆర్థిక సహాయం.. క్వింటాల్ కు 500బోనస్ ఇవ్వన్నీ నీటిమూటలైనాయని ప్రజలు సమయం కోసం. ఎదిరి చూస్తున్నారని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**





మునగాల, ఆగష్టు 29(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మండల పరిధిలోని కలకోవ గ్రామ ఎంపీటీసీ గన్నా భవాని భర్త నరసింహారావు, కలకోవ గ్రామ మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత భర్త, బీసీ యువజన సంఘం జిల్లా నాయకుడు కొంపెల్లి వీరబాబులు అన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్ ఉత్తమ్ పద్మావతిలు నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోదాడ ఎమ్మెల్యే ఎన్. ఉత్తమ్ పద్మావతి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అంతేకాకుండా కలకోవ గ్రామ ఎంపీటీసీ గన్నా భవాని, కలకోవ గ్రామ మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాతలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, మండల పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, మాజీ సర్పంచ్ సంపెట రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన యుఎస్ఎఫ్ఐ నాయకులు



దేవరకొండ, ఆగష్టు 29(జనం సాక్షి) యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలోని గౌట్ హైస్కూల్లో సర్వే నిర్వహించినట్లు, మధ్యాహ్న భోజనం పరిశీలించినట్లు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ సోభాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన రేట్లను పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో మెనూ పాటించే విధంగా ప్రధానోపాధ్యాయులు చూడాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం రాంబాబు, ఆర్ రాంబాబు, జె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి..

### బీసీ నేత ధనుంజయ నాయుడు



నేరేడుచర్ల (జనంసాక్షి): జనాభాలో 56 % గా ఉన్న బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారని, అలాగే గిరిజనులకు కూడా రాజకీయ రిజర్వేషన్ ఉన్నదని,మరి 56% గా ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని, ఆయన ప్రశ్నించారు.కేవలం బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని,ఐక్యత ఎంతో అవసరం అనే విషయాన్ని బీసీలంతా గుర్తెరగాలని స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అసెంబ్లీలలోను పార్లమెంట్లోనూ బీసీలకు ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించకపోవడం విడ్డూరంగా ఉందని, ముఖ్యంగా స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు అధికారంలో ఉన్న పాలకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేకపోవడం మరో కారణమని, బీసీలకు ఎన్నికల సందర్భంగా కొన్ని తాయిలాలు ప్రకటించి,వారికి కొన్ని భ్రమలు కల్పించి ఓట్లు వేసుకొని అధికారాన్ని అనుభవిస్తున్నారని ఇప్పటికైనా బీసీలు, కళ్ళు తెరవాలని, బీసీలకు పాలకులు చేస్తున్న మోసాలు గుర్తించాలని ఆయన అన్నారు. బీసీ కుల గణన చేపట్టి,ఆయా కులాల జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో సీట్ల కేటాయింపు చేయాలని, బడ్జెట్లో కూడా ఆయా కులాల అభివృద్ధి కొరకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని తద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం అందుతుందని ఆయన తెలిపారు.ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రావుల సత్యం, ఊదర వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన వంశీ

### వంశీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెంకట్రావు

భద్రాచలం, ఆగస్టు 29 (జనం సాక్షి): యూరప్ ఖండంలో మాల్టా దేశంలో జరిగిన 66 కేజీల జూనియర్స్ విభాగంలో బెంచ్ ప్రెస్ 140 కేజీలు, స్క్వాట్స్ 280 కేజీలు, డెడ్ లిఫ్ట్ 242.5 కేజీలు టోటల్ గా 662.5 కేజీల పవర్ లిఫ్టింగ్ క్రీడలో భద్రాచలానికి చెందిన మోడెం వంశీ బంగారం పథకం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వాజేడు మండలం, ఇప్పగూడెంకు చెందిన వంశీ దినసరి కూలిగా జీవనం కొనసాగిస్తున్నాడు. అతనిలో ఉన్న ప్రతిభను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి గుర్తించి భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. వంశీ విజయం వెనుక ప్రధాన భూమిక పోషించిన... సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామ్ రెడ్డికి. డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కి, మహంతి వెంకటకృష్ణ జి కి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వంశీ పోటీలకు అర్హత సాధించినప్పటికీ క్రీడలో పాల్గొనాలంటే రూ. 2.10 లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంది. అప్పటికే ఆర్థిక సమస్యలతో శతమాతమవుతున్న వంశీ సమస్యను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఐటీడీఏ పిఓ బి.రాహుల్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా భద్రాచలం పలువురు వైద్యులు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారని జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి.



## ఘనంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి

కోదాడ రూరల్ ఆగస్టు 29(జనం సాక్షి) స్థానిక హెలీ ఫ్యామిలీ పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు మరియు హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా తెలుగు భాషోపాధ్యాయులను, వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలతో సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్ .సువర్ణబాబు, ప్రిన్సిపల్ డి.సైదులు యాదవ్ , డైరెక్టర్లు జి. నంద కిషోర్ , సి.హెచ్. కొండలు ,కె.చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించి విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనాన్ని మరియు క్రీడల యొక్క గొప్పతనాన్ని గురించి వివరించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లి దండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31 సెప్టెంబర్ 1న జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి:సీఐటీయు




నల్గొండటౌన్, ఆగష్టు 29 (జనంసాక్షి) సిఐటియు నలగొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 31 సెప్టెంబర్ 1న హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు.గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతు సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ వైజ్ఞానిక తరగతులు ఆగస్టు 31 (శనివారం), సెప్టెంబర్ 1 (ఆదివారం) తేదీల లో హాలియా పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సరళీకృత ఆర్థిక విధానాల వాటి దుష్ఫలితాలు, నూతన కార్మిక చట్టాలు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడేందుకు యూనియన్లను నిర్మాణయుతంగా పటిష్టంగా చేసుకొనుటకు రాజకీయ అవగాహన పెంచుటకు ఈ క్లాసులు ఉపయోగపడుతాయని అన్నారు. ఆగస్టు 31 సెప్టెంబర్ ఒకటి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న క్లాసులకు సిఐటియు రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఎంపిక చేసిన ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు.విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.



## గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలి..

ఇరగదిండ్ల శ్రీశైలం

చందంపేట మండల కేంద్రంలో బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఇరగదిండ్ల శ్రీశైలం కుల్దేకర్ ఈశ్వర్ జి పోతురాజు వేషం వేస్తూ గ్రామస్తులను ఆకర్షింప చేశారు. ఈ సందర్భంగా ఇరగదిండ్ల శ్రీశైలం గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉర్సు యుగంధర్, జబ్బు శ్రీశైలం ఎండి మంజు, పగిడిమర్రి రవీందర్, మాతంగి దేవేందర్, నక్క శ్రీశైలం, దగ్గు నిరంజన్, నక్క ఎల్లయ్య, ఎండి ఇర్ఫాన్ ఎండి మద్దూర్ బచ్చనబోయిన జగదీష్ వట్టపు హరీష్ పులికంటి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



మర్రిగూడ, ఆగస్టు 29,( జనం సాక్షి ) మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవమును మరియు జాతీయ క్రీడా దినోత్సవమును ఘనంగా నిర్వహించారు.తెలుగు భాషా పితామహుడు గిడుగు రామమూర్తి మరియు హాకీ క్రీడాకారులు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ... ఆనాడు భాషా గ్రాంధిక రూపంలో ఉండేదని చాలా తక్కువ మందికి అర్థమయ్యేదని అటువంటి భాషను వ్యవహారిక భాషలో అందరికీ అర్థమయ్యేలా కృషి చేసిన వ్యక్తి గిడుగు రామమూర్తి అని వారి సేవలను కొనియాడారు.అలాగే ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడం హర్షించదగ్గ విషయమని ప్రతి ప్రాథమిక పాఠశాలలో పిఈటి టీచర్లను నియమించి విద్యార్థులకు చిన్నప్పటినుంచే వివిధ క్రీడలలో శిక్షణను ఇప్పించాలని కోరారు.ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం ఉపాధ్యాయులు y.మంజులత, కొండ శ్రీను,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి



నల్గొండటౌన్, ఆగష్టు 29(జనంసాక్షి) గాంధీ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, ఓఎస్డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధారుఢ్యాన్ని చురుకుదనాన్ని, సామాజిక జీవనానికి తోడ్పడడంతో పాటు ప్రపంచ వేదికలపై నిలబట్టగలిగే అద్భుత రంగంగా అభివర్ణించారు. ధ్యాన్చంద్ జీవితం ఆద్యంతం స్ఫూర్తిదాయకమని వారు ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి అవమానాలను సైతం భరిస్తూ భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో అధునాతన క్రీడా ప్రాంగణాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు, స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో అంతర కళాశాలల అంతర విశ్వవిద్యాలయాల పోటీలతోపాటు, ఆసక్తి గల విద్యార్థులకు ట్రెనింగ్ లు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా హరీష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది జరగబోవు అంతర కళాశాలల మరియు అంతర విశ్వవిద్యాలయ క్రీడ పోటీలకు సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు డా మురళి, డా శ్రీనివాసరెడ్డి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కొండమల్లేపల్లి, ఆగస్టు 29 ( జనంసాక్షి ) :
కొండమల్లేపల్లి మండల ఆర్యవైశ్య నూతన మండల కమిటీ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల అధికారి లక్ష్మిశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, జిల్లా ఆర్యవైశ్య ముఖ్య నాయకులు పానుగంటి మల్లయ్య, వూరే లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురువారం సంజీవని ట్రస్ట్ ప్రేమ్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన శ్రావణమాస వనమోత్సవ కార్యక్రమం అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభా అధ్యక్షులుగా జిన్నం రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం మండల నూతన అధ్యక్షులుగా వూరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల శ్రీనివాస్, కోశాధికారిగా ముచ్చర్ల కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అంకిశెట్టి శేఖర్, ఉపాధ్యక్షులుగా దొడ్డి సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు పదవిలో ఉంటారని తెలిపారు.అనంతరం యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు యువజన అధ్యక్షులుగా బూరుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కామిశెట్టి హరీష్, కోశాధికారిగా సముద్రాల మహేష్ లను ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వూరె జనార్ధన్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్య సోదరులకు, ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు ఆర్యవైశ్య అభివృద్ధికి సహకరిస్తానని అందరి సూచనలు సలహాలతో మండలంలో ఆర్యవైశ్యులను మరింత బలోపేతం



చేస్తానని తెలిపారు. అనంతరం గతవారం ఏకగ్రీవంగా ఎన్నికైన పట్టణ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ లను ముఖ్య అతిథుల సమక్షంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేయాలని తెలిపారు నూతనంగా ఎన్నికైన కమిటీలకు హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు, శీలా వెంకన్న, నీలా లక్ష్మయ్య, గోవిందు జగతయ్య, వాసా వెంకటేశ్వర్లు, మారం కన్న, ఆకుతోట లక్ష్మీనారాయణ, సముద్రాల కిరణ్, దుండిగళ్ళ వెంకటేశ్వర్లు, మంచికంటి వెంకటేశ్వర్లు, ఆలంపల్లి ధనయ్య, హెచ్చ శ్రీరాములు, చెట్లపల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్య సోదరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




## ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై అవగాహన సదస్సులో ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 29 (జనం సాక్షి)
ప్రభుత్వ సహకార పథకాలపై కల్పించిన అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ఆద్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల శిక్షణా సదస్సులో భాగంగా గురువారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. స్కిల్ ఇండియా వారి సహకారంతో సఫల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాపార అవకాశాలు, మెలకువలు, ఆర్థిక వనరుల సమీకరణ, వ్యాపార నిర్వహణ ప్రసంగించారు. రీసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ మాట్లాడుతూ సూక్ష్మ , కుటీర, చిన్న పరిశ్రమలు స్థాపించాలనుకునే విద్యార్థులు ప్రభుత్వ సహకారంతో కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే క్రమంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు,రుణ సౌకర్యాలు, సబ్సిడీలు ఇచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనలో విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి, నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ అవగాహన సదస్సు సమావేశంలో రీసోర్స్ పర్సన్ కొడారి వెంకటేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంజి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రభుత్వ హాస్పిటల్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదుట ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని అన్నారు. తమ పార్టీ నాయకులు హాస్పిటల్ ను సందర్శించి అక్కడున్న సమస్యలను పేషంట్లను , హాస్పిటల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.మందుల కొరత ఉందని, కిడ్నీ ,గ్యాస్ట్రో ,గుండె, న్యూరో డాక్టర్లు లేరని పేర్కొన్నారు. వివిధ పరీక్షలకు కావాల్సిన పరికరాలు లేక అసంపూర్తిగా ఉందని, అన్ని రకాల మందులు లేక బయటికి రాస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్పిటల్ కి కావాల్సిన వైద్య సిబ్బందిని నియమించి, వైద్య పరికరాలను సమకూర్చి, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు.బయట ప్రైవేట్ హాస్పిటల్స్ పెట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందించని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న, గూడెం నరసన్న,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సురం రేణుక, మాస్ లైన్ పట్టణ కార్యదర్శి ఎస్ కె గులాం,రామోజీ,వాజిద్,బన్నీ, పద్మ, రమణ, కల్పన, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ 119వ జయంతి వేడుకలు**

దేవరకొండ(జనంసాక్షి):
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిఓ శ్రీరాములు , మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, అధ్యక్షుడు ఎన్ వి టీ సభ్యులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవన్ వరకు ర్యాలీగా వెళ్లి హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహానికి అధ్యక్షుడు, యూట్యూబ్ సింగర్ రాము, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, వైయస్ కరుణాకర్ కలసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించినారు. ఈ సందర్భంగా ఎన్విటి మాట్లాడుతూ ఇది క్రీడాకారులకు ఒక పండుగ లాంటిదని,ఇండోర్ స్టేడియం పనులు ప్రారంభం కావాలని, అవుట్ డోర్ స్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రావాలని, దానికోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రచార కార్యదర్శి తాళ్ల సురేష్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ఒక సుప్రసిద్ధ భారతీయ హాకీ ఆటగాడని, ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారులలో మూడు గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడని, 1928, 1932, 1936, ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టాడని, ఒకసారి తను గోల్డ్ వేసిన తర్వాత అది పడకపోతే గోల్పోస్ట్ కొలతలు సరి చూడవలసిందిగా ఎంపైర్ ను అడగగా అది సరైన గుర్తింపుగా అందరి మనల్ని పొందారు. అలాంటి గొప్ప క్రీడాకారుడు భారతదేశానికి ఎంతో పేరు తెచ్చి పెట్టడం జరిగిందని, అలాంటి గొప్ప వ్యక్తిని మరవకుండా ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం అనేది గొప్ప విషయమని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, పలు పాఠశాలల విద్యార్థి విద్యార్థులు , యువత క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆర్కిడ్ పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ ఆగస్ట్ 29 (జనంసాక్షి): పట్టణ పరిధిలోని ఆర్కిడ్ స్కూల్ నందు తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు పురస్కరించుకొని వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల చైర్మన్ గెల్లి రవి ముఖ్యఅతిథిగా విచ్చేసి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాదు, క్రీడలు కూడా చాలా ముఖ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగు భాషకు సంబంధించి వ్యాసరచన , ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయినులు సరిత, కవిత, నాగేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగు నాయక్, పయ్యావుల ప్రకాశ్ పాల్గొన్నారు.





# డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

పెన్ పహాడ్ ఆగస్ట్ 29 (జనం సాక్షి) :
ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై పెరిక రవీందర్ అధ్వర్యంలో పెన్ పహాడ్ మండలం లోని అనాజపురం ఆదర్శ పాఠశాల,కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ సారధ్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని,బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని సూచించారు అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంగా ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ షేక్ సలీం,అమర్ కుమార్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కానిస్టేబుల్ బాలకృష్ణ,శ్రీనివాస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహన సదస్సు

నేరేడుచర్ల,ఆగస్టు 29 (జనంసాక్షి):
నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లోని గుడిసెలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల వద్దకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ నాగిని ఆధ్వర్యంలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు తీసుకోవాలనికోరారు. జ్వరము, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.ఈ అవగాహన సదస్సులో హెల్త్ అసిస్టెంట్ నరసయ్య, ఏఎన్ఎం రేణుక, ఆశ వర్కర్లు తులసి, రజిత,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్నగర్ కన్వీనర్ వాస పల్లయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, పి డి ఎస్ యు నియోజకవర్గ కన్వీనర్ వినయ్, మరియమ్మ సత్తెమ్మ, మాలాంబి, ఫాతిమా మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు, ఖాసిం, విజయ్, అనురాధ, సైదులు తదితరులుపాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు

గుర్రంపోడు ఆగష్టు 29 (జనం సాక్షి)
నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర రెడ్డి గుర్రంపొడు మండలం సుల్తాన్ పురం గ్రామం వాడపల్లి మల్లేష్ మంజుల దంపతుల కుమారుడు శివ అశ్విని లా రిసెప్షన్ లో పాల్గొని వధూవరులను నాగర్జున సాగర్ ఎమ్మెల్యే ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్ రెడ్డి చల్ల మల్ల జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి వెంకన్న సర్పంచ్ తిరుమల్ రెడ్డి ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మామిడి పెద్దలు రామాచారి షేక్ మమ్మద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు అందుగుల యాదయ్య అందుగుల గణేష్ బొమ్మవాల వెంకటయ్య వాడపల్లి అనిల్ అందుగుల శివ పందుల శివ బొడ్డు కోటేష్ వాడపల్లి వెంకటయ్య సురకారం వెంకటయ్య నాగరాజు అందుగుల లచ్చయ్య వేలుకొండ శివ వాడపల్లి సత్యనారి పందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రికి వినతిపత్రం అందజేత

మునగాల, ఆగష్టు 29(జనంసాక్షి):
రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని, ధరణి పోర్టల్ రద్దు చేయాలని, ఇండ్ల పంపిణీలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇల్లు లేని పేదవారందరికి ఇళ్లులు ఇవ్వాలని హైదరాబాదులోని సచివాలయంలో రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బీసీ సంఘాల తరఫున గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ◆ జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్

మునగాల, ఆగష్టు 29(జనంసాక్షి):
వర్షాలు కురుస్తున్నందువల్ల సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జోనల్ మలేరియా ఆఫీసర్ విజయ్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోమలు పుట్టకుండా కుట్టకుండా నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టి జ్వరాల బారినపడ్డ రోగస్తులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. సీజనల్ జ్వరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎవరికైనా జ్వరానికి సంబంధించిన వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ప్రజలు తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని సూచించారు. వీరి వెంట జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతిలాల్, కీటక జనిత వ్యాధుల నివారణ డివిజన్ అధికారి సముద్రాల సురేందర్, రాజు, పల్లె దవాఖాన వైద్యాధికారి వైష్ణవి, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కీటక జనిత నివారణ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశా కార్యకర్తలు కళమ్మ, మయూరిలు పాల్గొన్నారు.

# 28 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



మునగాల, ఆగష్టు 29 (జనంసాక్షి): మండల పరిధిలోని వెంకట రామాపురం గ్రామ శివారులోని కోళ్ల ఫారం పక్కన ఉన్న షెడ్డు నందు గురువారం తెల్లవారుజామున పిడిఎస్ బియ్యం మూటలు డంప్ చేసి ఉన్నట్లు నమ్మదగిన సమాచారం రాగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది వెళ్లి తనిఖీ చేయగా 64 ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. ఇట్టి పీడీఎస్ బియ్యాన్ని మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన గుడిపూడి నగేష్ అనే వ్యక్తి చుట్టుపక్క గ్రామాలలోని అమాయక ప్రజల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి వేరొక ప్రాంతానికి తరలించి అధిక ధరలకు విక్రయించి వ్యాపారం చేస్తున్నట్లు తమకు తెలియ వచ్చిందని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఈ నెల 31న జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహించే జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ అసంఘ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.శ్రీనివాసరాజు,జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా మహాసభల సన్నాహక కార్యక్రమం సందర్భంగా మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.శాస్త్ర సాంకేతిక ఫలాలను సామాన్యులకు చేరవేసే సదుద్దేశంతో జన విజ్ఞాన వేదిక పలు కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమాజంలో వైజ్ఞానిక స్పృహను నింపుతూ ఎప్పటికప్పుడు సామాజిక చైతన్యాన్ని కలిగించే విధంగా కృషి చేస్తుందని చెప్పారు.ఇందులో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవం, ప్రపంచ జల దినోత్సవం, ప్రపంచ మహిళా దినోత్సవాలతో పాటు పలువురు మహనీయుల జయంతి కార్యక్రమాలను జనవిజ్ఞాన వేదిక చేపట్టడం ద్వారా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామని తెలిపారు.పాఠశాల స్థాయి విద్యార్థులకు చెకుముకి ప్రతిభ పరీక్షను విజ్ఞానోత్సవాలను మండల జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జెవివి నాయకులు తల్లాడ రామచంద్రయ్య, వల్లపట్ల దయానంద్, మారం నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, సోమ సురేష్ కుమార్, గోపయ్య, జానయ్య,అనిత తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నుండి చందుపట్ల కు బస్సు సర్వీస్

భువనగిరి రూరల్ జనం సాక్షి:ఆగష్టు 29 :మండలం లోని చందుపట్ల గ్రామనికి సికింద్రాబాద్ నుండి చందుపట్ల వరకు రోజుకు 3 ట్రిప్పులు నడిపించాలని ఉప్పల్ %యూ=ుజ% డిపో మేనేజర్ హరికీర్తి శ్రీనివాసశర్మ ను కలసి వినతి పత్రం అందజేసి సఫలీకృతులైన చందుపట్ల గ్రామ పెద్దలు,ముఖ్యంగా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని అడగగానే స్పందించి సికింద్రాబాద్ నుండి చందుపట్ల వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించిన ఉప్పల్ డిపో మేనేజర్ హరికీర్తి శ్రీనివాసశర్మ కి చందుపట్ల గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసారు. ఈయొక్క సౌకర్యాన్ని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు అధ్యక్షులు, మాజీ సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.





# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి..**

కోదాడ,ఆగస్టు 29,జనంసాక్షి:
బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త,నాయకుడు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు.గురువారం అనంతగిరి మండలంలోని గొండ్రియల,కొత్తగూడెం గ్రామలలో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని,మండల నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గోండియాలా గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షుడు గంగూరి సంతోష్, మాజీ ఎంపీటీసీ మన్నే కృష్ణవేణి హరీషు,నెల్లూరి ఉషారాణి హనుమంతరావు,కొత్తగూడెం గ్రామానికి చెందిన నాయకులు కొండలరావు,సైదులు,రాము నాయక్,మండలం నాయకులు పూర్ణచంద్రరావు అఫ్జల్ మాజీ సర్పంచ్ బుజ్జీ శ్రీనివాస్, భూక్యా బోస్,ఎస్ డి సైదా,ఏడుకొండలు,ధన్వంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్ మేనేజ్మెంట్ హెడ్ గా ప్రొఫెసర్ ఎర్రజహంగీర్

## ఉస్మానియా యూనివర్సిటీ లో చందేపల్లి ముద్దుబిడ్డ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 29 (జనం సాక్షి)
ఉస్మానియా యూనివర్సిటీ లో బిజినెస్ మేనేజ్మెంట్ విభాగానికి అధిపతిగా ప్రొఫెసర్ వై జాంగిర్ ను నియమించారు.మోటకొండూర్ మండలం చందేపల్లి గ్రామానికి చెందిన జహంగీర్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. దళిత కులంలో పేదరికం తో పుట్టి పెరిగి చిన్ననాటి ఎన్నో కష్టనష్టాలకు వచ్చి ఉన్నతమైన స్థాయికి రావడం గర్వకారణంగా ఉంది అని అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధిపతి గా గురువారం ప్రొఫెసర్ వై జహంగీర్ మాదిగ పదవి బాధ్యతలు స్వీకరించారు.50 ఏళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో దళిత ముద్దుబిడ్డ దళిత వర్గాల మార్గదర్శకులు ఎర్ర జహంగీర్ మాదిగ మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా సీనియర్ ప్రొఫెసర్లు మరియు ప్రొఫెసర్లు మరియు నా సహెూద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులవడం నాకు ఒక గొప్ప అవకాశం భావిస్తునని అని, నా విభాగానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనుబంధ కళాశాలలు మరియు రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా ప్రొఫెసర్ వై జహంగీర్ మాదిగ నియామకం కావడంతో చందేపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు, గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి



హుజూర్ నగర్, ఆగస్టు 29 (జనంసాక్షి):
ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ మట్టయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రైతు భరోసాను ఎలాంటి శరత్ లేకుండా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 70 శాతం మంది రైతులకే రుణమాఫీ అయిందన్నారు. మిగిలిన రైతులు రుణమాఫీ కోసం రైతులు బ్యాంకులు, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అనేక జిల్లాల్లో ఆధార్, రేషన్ కార్డును గమనంలోకి తీసుకుని రుణమాఫీ చేసినట్టు మంత్రులు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కొన్ని ప్రాంతాలలో ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయలేదని తెలిపారు. అనేక ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిందని గుర్తు చేశారు. రైతుల్లో పెరుగుతున్న అశాంతిని నివారించేందుకు తక్షణమే రుణమాఫీ పథకాన్ని రైతులకు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డులను పరిగణంలోకి తీసుకోరాదని రుణమాఫీ జరిగిన వారికి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ కొమ్మ యోన, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్న వీరమల్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ, సేలం సాంబయ్య, రేపాకుల వీరస్వామి, మాడూరి నరసింహచారి, షేక్ సైదా, షేక్ ఖాసిం, చింతకాయల సీతయ్య, భానోత్ వెంకటేష్ నాయక్, పంగ ఎంకటి, ఫంగ కృష్ణ, ఇంటి తిరపయ్య, గుంజ లక్ష్మయ్య, బి రవి, కాసాని వీరస్వామి, మీసాల వీరబాబు, అబ్బురం చంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలువలో మునిగి గల్లంతైన వ్యక్తి






మునగాల, ఆగష్టు 29(జనంసాక్షి):
మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మునిగి గల్లంతైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆత్మకూర్ యస్ మండలం కేంద్రానికి చెందిన గొట్టెకొప్పుల గోపాల్ రెడ్డి (40) వృత్తికి లారీ ఓనర్. ఇతను కొంతకాలం నుండి జగ్గయ్యపేటలో నివాసం ఉంటున్నాడు. తన స్వగ్రామమైన ఆత్మకుర్య మండల కేంద్రం నుండి తిరిగి జగ్గయ్యపేటలో తన నివాసానికి వెళ్లే క్రమంలో మార్గమధ్యలో మునగాల వద్ద ఆగి ఎన్ఎస్పి కాల్వ వద్ద అయ్యప్పస్వామి టెంపుల్ ఎదురుగా ఈత కొట్టేందుకు కాలువలో దిగాడు. అయితే ప్రమాదవశాత్తు మునిగి గల్లంతయ్యాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ లకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు వినతి



నల్గొండటౌన్, ఆగష్టు 29(జనంసాక్షి)
దళిత బహుజన విద్యార్థినీ విద్యార్థుల ఎస్సీ ఎస్టీ సౌకర్యార్థం నలగొండ పట్టణంలో ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టుట గురించి సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేసి అధునాతనమైన లైబ్రరీని స్థాపించడం గురించి పై విషానుసారం తమరికి తెలియజేయునది ఏమనగా సబ్ ప్లాన్ నిధులలో భాగంగా గత పది సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లాకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ మంజూరు కావడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టలేదు మారుమూల ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగులు అధ్యభవనాల్లో అరకొర వసతులతో వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుంటున్నారు ప్రధానంగా హాస్టల్ వసతి పట్టణానికి దూరంగా అదే భవనంలో ఏర్పాటు చేయడం వలన, అనేకమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమిక్ పుస్తకాలు మరియు స్టడీ మెటీరియల్ అందించ లేకపోయింది. కనుక ఎస్సీ ఎస్టీ నిరుద్యోగుల సౌకర్యార్థం హాస్టల్ వసతితో కూడిన అధునాతమైన భవన నిర్మాణం చేయాలని మరియు సప్లై నిధులు మంజూరు చేసి వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మరియు స్టడీ మెటీరియల్తో కూడిన గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎస్సీ ఎస్టీ లెక్చరర్స్ యూనియన్ నాయకులు వేముల శేఖర్ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల శివతేజ చంద్రమ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ చేయాలి

## తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలి..

### వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు



పెన్ పహాడ్ మండలం ఆగస్టు (జనం సాక్షి) :
రైతులకుఎలాంటి షరతులు లేకుండా నిర్దిష్ట గడువు లోపుల రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లాలు నాయక్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రైతాంగానికి రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలం లో రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పోందలేని పరిస్థితి నెలకొంది అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకొక ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది అని అన్నారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించిందని,ఎన్నికల నాడు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రిలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదు అన్నారు.సూర్యాపేటజిల్లాలో లక్షలాది మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే మూడు విడతల్లో కలిపి కొద్దిమంది మంది రైతులకు రుణమాఫీ అయిందని అన్నారు.రాష్ట్రంలో 42 లక్షలు రైతుల అర్హులుగా ఉంటే కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయింది మన జిల్లాలో 1 లక్షల 55 వేల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. మండలం, బ్యాంకులు, సోసెటి వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో 567 సవరించి రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని కోరారు. రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పహాణ నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని,గతం లో పాస్ పుస్తకాలు ఉండి రుణం తీసుకుని ప్రస్తుతం పాసుపుస్తకాలు లేని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీ లో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదు అని అన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు, రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతులు పొలాలు వదిలి బ్యాంకులు చూట్టూ , వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా వెంటనే విడుదల చేసిరైతులను ఆదుకోవాలని కోరారు.అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నా పేద, బడుగు బలహీన వర్గాల రైతాలకుపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పెన్పహాడ్ తాసిల్దార్ సంఘం మిత్ర కు సంబంధించిన సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి చిన్నపంగి నరసయ్య మండల కార్యదర్శి రుణపంగా కృష్ణ, మండల కమిటీ సభ్యులు నెమ్మాది లక్ష్మి గుంజ వెంకటేశ్వర్లు లక్కపాక ముత్తయ్య జిల్లా నాయకులు కోడి ఎల్లయ్య అంజిమల్ల సైదులు , మండల నాయకులు ఉపేందర్, రామలింగయ్య పుల్లయ్య వెంకన్న సోమలు వేసు శ్రీరాములు సైదులు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి మిత్రబృందం సహాయం

పాల్వంచ, ఆగస్టు 29 (జనంసాక్షి):
అకాల మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి మిత్రబృందం బాసటగా నిలిచి ఆర్థిక సహాయం చేశారు. పాల్వంచ పట్టణంకు చెందిన వీరభద్రం ఇటీవల అకాల మరణం చెందగా తనతో చదువుకున్న స్నేహితులు 1992-1993 బ్యాచ్ కి చెందిన10వ తరగతి స్నేహితులు స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.40వేల ఆర్థిక సాయం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్నేహం యొక్క విలువను ప్రత్యేకతను గుర్తించి మరణించిన తోటి స్నేహితుడు వీరభద్రం కుటుంబానికి ఏంతో కొంత తోడ్పాటు అందిస్తుందని వారు ఆశించారు. స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మిత్రుల యొక్క గొప్ప మనసుకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థుల టీచర్ బండి జానకిరామ్ ,రమేష్, శ్రీను, దోమల ప్రవీణ్, వీరయ్య, మోహనరావు, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



పాల్వంచ, ఆగస్టు 29 (జనంసాక్షి):
కంపెనీలు వేరైనా, జనరిక్ మందులో ఉండే డ్రగ్, ఫార్మా కంపెనీలో ఉండే డ్రగ్ ఒకటేనని జనరిక్ మందులపై ప్రజలో అవగాహన కల్పించాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ వైద్యాధికారులను కోరారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అతి తక్కువ ధరలకు లభించే జనరిక్ మందులపైనా అవగాహన లేకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలకు తగిన మూల్యం చెల్లించుకోవలసి పరిస్థితి వచ్చిందని అన్నారు, ఈ ప్రజా ప్రభుత్వంలో ఉన్నత అధికారులు ప్రతి గ్రామాలలో జనరిక్ మందులపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తే దీనితో పేద, మధ్య తరగతి మందులపై పడుతున్న ఖర్చులు తగ్గుతాయని తక్కువ ధరలకు లభించే జనరిక్ మందులు కొనుగోలు చేయడం వలన ప్రజలకి ఎంతో లాభం చేకూరుతుందన్నారు.

## ఆర్థికపరమైన విషయాల్లో పారదర్శకంగా ఉండాలి

పాల్వంచ, ఆగస్టు 29 (జనంసాక్షి):
మహిళా సంఘాలు ఆర్థిక పరమైన విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రతి పైసాకు లెక్కలు ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. గురువారం శ్రీశక్తి భవనంలో అధ్యక్షురాలు కుమారి అధ్యక్షతన మండల మహిళా మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ తీసుకున్న రుణాలు కుటీర పరిశ్రమలకు, వ్యాపారాలకు ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం చెంది, తిరిగి సకాలంలో రుణాలు చెల్లించాలని సూచించారు. అనంతరం మహిళా సంఘం ఆడిట్ లెక్కలు సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నారాయణ, డిపిఎం లు సునందన్, యాదయ్య, ఏపిఎంలు రాంబాబు, వెంకయ్య , ఏపీవో రంగా, కార్యదర్శి - లక్ష్మీకాంతమ్మ, కోశాధికారి- చుక్కమ్మ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పద్మ, శ్రీను, రవి కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్‌స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ, ఆగస్టు 29 (జనంసాక్షి):
తెలంగాణ ఓపెన్ స్కూల్‌కు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించడం జరిగింది. పాల్వంచలోని గౌతమి స్కూల్, పాల్వంచ టౌన్ ఎస్ఐ బి సుమన్, డిప్యూటి తహశీల్దార్ విజయ చందర్, మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ గురించి ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఎం వెంకట్, సిబ్బంది రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 29 (జనంసాక్షి):
పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో లెజెండరి హాకీ ప్లేయర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తమ పాఠశాలలో విద్యతో పాటు ఆటలకు కూడా ప్రాముఖ్యతను ఇస్తామని ఆటలు పిల్లల మానసికోల్లాసానికి ఎంతగానో దొహద పడతాయని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సి ఇంచార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జ్ స్వర్ణలత, ప్రైమరీ ఇంచార్జి శిరీష, పిఇటి కోటేశ్వరరావు, పూర్ణిమ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## బిజెపి సభ్యత్వ నమోదుపై సమావేశం

### అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని పిలుపు



పాల్వంచ, ఆగస్టు 29 (జనంసాక్షి):
పాల్వంచ పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కల పార్టీ బీజేపీ పార్టీ అని బీజేపీ పార్టీ రికార్డును మరల బీజేపీ పార్టీ నే బ్రేక్ చేస్తుందని అన్నారు. పార్టీ సంస్థాగతంగా బలంగా ఉండాలంటే ప్రతి బూతులో బూతు అధ్యక్షుడు తప్పనిసరిగా 200 ల సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు కానుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి నాయకులు వరకు ప్రతి ఒక్కరు కూడా పాల్గొనాలని అదేవిధంగా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్న ప్రతి ఒక్కరిని ఇంటింటికి వెళ్లి కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శిభూక్యా రవి నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శివ, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నందిగాం వెంకటరమణ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కల్లోజు నాగరాజు, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాటికొండ కళ్యాణ్, దున్నపోతుల రాజు, ముత్యాల భాస్కర్, సిహెచ్ వంశీ, నిమ్మల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.